శనివారం 3 ఆగస్టు 2024

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





నేడు ఎన్టీఆర్ భవన్‌కు

## సీఎం చంద్రబాబు

- ప్రజల నుండి వినతుల స్వీకరణ
- పార్టీ నేతలు, శ్రేణులకు అందుబాటులో


- వివరాలు 4 లో..

# పాత సీఆర్డీఏ పరిధి పునరుద్ధరణ

## సీఎం చంద్రబాబు నిర్ణయం

- 2015 ఉత్తర్వుల మేరకు 8,352 చదరపు కిమీ పరిధిలో సీఆర్డీఏ
- ముఖ్యమంత్రి అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ 36వ సమావేశం
- గతంలో జరిగిన భూ కేటాయింపులపై చర్చ
- కార్యాలయాల ఏర్పాటుకు మరో రెండేళ్లు గడువు
- ఐఆర్ఆర్ నిర్మాణం, నాలుగులైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణకు గ్రీన్ సిగ్నల్

- వివరాలు 2 లో..



ఒక్కరోజులో

97 శాతం పింఛన్ల పంపిణీ..

## సీఎం చంద్రబాబు సంతృప్తి



- ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు కూడా 1నే అందించాం
- పనిచేయించుకోవటమే కాదు.. ఉద్యోగుల సంక్షేమం కూడా పట్టించుకుంటాం
- రాష్ట్ర పునర్నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర కీలకం
- కలిసి పనిచేసి రాష్ట్ర భవిష్యత్‌ను మారుద్దామని పిలుపు

4 లో

గత ప్రభుత్వ 'ఎక్సైజ్' అక్రమాలపై..

## సీఐడీ విచారణ

- నాణ్యత లేని మద్యం రాష్ట్రంలో ఉండకూడదు
- మద్యం రేట్లు పెంచి దోచుకునే విధానానికి స్వస్తి
- సమగ్ర అధ్యయనం తరువాత కొత్త మద్యం విధానం
- అధ్యయనానికి ఇతర రాష్ట్రాలకు అధికారుల బృందాలు
- సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

3 లో

సమగ్ర ప్రణాళికతో

## సమూల మార్పులు

- ఏడాదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి
- లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి
- అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి
- మహిళా-శిశు సంక్షేమశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

4 లో

## ఎన్నాళ్లీ.. ఏడుపులు!?

- వివరాలు 6 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



స్థానిక సంస్థల్లో వైసీపీకి భారీ బలమున్నా.. తెదేపా తరపున చంద్రబాబు పోటీకి పెడుతున్నారంటూ జగన్ బేల పలుకులు పలికాడు. అలా పోటీకి పెట్టడం నైతికత కాదని జగన్ వ్యాఖ్యానించడం దెయ్యాలు వేదాలు వల్లించడమే. ఎమ్మెల్సీగా బొత్స ఓడతాడన్న భయం జగనులో ఉంది.

ఎమ్మెల్సీ ఎన్నికపై
జగనుకెంత కంగారు.!
బలమున్నా... ఓటమిపై
విలను గుండె బేజారు!!

రాష్ట్రజనం ఛీకొట్టిన
సిగ్గులేని జగనాసుర..!
బాబుపైన నిందలేస్తె
హీరోలుగా మారగలర!?

నైతికతను ప్రశ్నించగ
జగనుకేది అర్హత...!?
మేడిపండు విప్పిచూడ
అతనే.. ఓ అనైతికత!!


ప్రలోభాలు, బెదిరింపులు
ఫ్యాను పార్టీ పేటెంటు!
సర్కారును ఎంచలేవు..
సుత్తి నత్తి కంటెంటు!!

-మహాదేవ

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ

అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- పౌర సరఫరాల శాఖను అప్పుల్లో ముంచేశారు
- రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు ఇవ్వాలి
- పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో ధరల నియంత్రణ
- పౌరసరఫరాల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష



- వివరాలు 3 లో..

మరో ఐదేళ్లు

## రాజధాని రైతులకు కౌలు

- రాజధాని ప్రాంత రైతు కూలీలకు పింఛన్లు కూడా..
- సీఆర్డీఏలో ఉద్యోగాల భర్తీ, కొత్తగా 32 మంది కన్సల్టెంట్లు
- మంగళగిరి కార్పొరేషన్‌లో కలిపిన నాలుగు గ్రామాలు తిరిగి సీఆర్డీఏలోకి
- ఐఆర్ఆర్‌తో పాటు, కృష్ణానదిపై ఆరు ఐకానిక్ వంతెనలు
- సీడ్ క్యాపిటల్‌పై సింగపూర్ ప్రభుత్వంతో తిరిగి చర్చలు
- సీఆర్డీఏ సమావేశం నిర్ణయాలు వెల్లడించిన మంత్రి నారాయణ



2 లో

## 50 రోజుల్లో 10వేలకు పైగా అర్జీలు

- అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అర్జీదారులందరికి న్యాయం జరిగేలా చర్యలు
- మంత్రి గొట్టిపాటి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టీకరణ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ

- వివరాలు 5 లో..

2025 జూన్ నాటికి

'రామాయపట్నం' పూర్తి

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



8 లో

రైతులకు రాయితీపై

## తక్షణమే బిందు సేద్యం పరికరాలు

- మంత్రి అచ్చెన్నాయుడు

- వివరాలు 7 లో..

ఒకరి అవయవదానంతో

## మరో 8 మందికి పునర్జన్మ

- మంత్రి సత్యకుమార్

- వివరాలు 8 లో..

చైతన్యరథం

# పాత సీఆర్డీఏ పరిధి పునరుద్ధరణ

## సీఎం చంద్రబాబు నిర్ణయం

- 2015 ఉత్తర్వుల మేరకు 8,352 చదరపు కిమీ పరిధిలో సీఆర్డీఏ
- ముఖ్యమంత్రి అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ 36వ సమావేశం
- గతంలో జరిగిన భూ కేటాయింపులపై చర్చ
- కార్యాలయాల ఏర్పాటుకు మరో రెండేళ్లు గడువు
- ఐఆర్ఆర్ నిర్మాణం, నాలుగులైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణకు గ్రీన్ సిగ్నల్

అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వం తగ్గించిన సీఆర్డీఏ పరిధిని మళ్లీ పెంచాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నిర్ణయించారు. 2015లో ఇచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8,352 చదరపు కిలో మీటర్ల పరిధిలోనే సీఆర్డీఏ ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో గుర్తించిన విస్తీర్ణం ప్రకారమే సీఆర్డీఏ పరిధి కొనసాగుతుందని పేర్కొన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 12 అంశాలపై సీఎం చర్చించారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు.గతంలో భూమి పొందిన వాళ్లు ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలి అనే అంశంపైనా చర్చించారు. సంస్థలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్లు పొడిగిస్తూ సమావేశంలో నిర్ణయించారు. సంపద సృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చేవారికే భూ కేటాయింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు.గతంలో జరిపిన భూ కేటాయింపులపై పునఃసమీక్షించి ఆసక్తి చూపే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. అమరావతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎటువంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలి అనే అంశంపైనా సీఎం చర్చించారు. దేశంలో టాప్ 10 కాలేజీలు, టాప్ 10స్కూల్స్, టాప్ 10 ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపిన పలు గ్రామాలను మళ్లీ రాజధాని పరిధిలోకి తీసుకురావాల్సి ఉందని అధికారులు సీఎంకు



వివరించారు.

గత జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన ఆర్-5 జోన్ పైనా సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణపై ముందుకెళ్లాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చే కౌలును మరో ఐదేళ్ల పొడిగించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# మరో ఐదేళ్లు రాజధాని రైతులకు కౌలు

- రైతుకూలీలకు పింఛన్లు కూడా..
- సీఆర్డీఏలో ఉద్యోగాల భర్తీ, కొత్తగా 32 మంది కన్సల్టెంట్లు
- మంగళగిరి కార్పొరేషన్‌లో కలిపిన నాలుగు గ్రామాలు తిరిగి సీఆర్డీఏలోకి
- భూములు తీసుకున్న సంస్థలు కార్యాలయాల ఏర్పాటుకు మరో రెండేళ్లు గడువు
- ఐఆర్ఆర్‌తో పాటు, కృష్ణానదిపై ఆరు ఐకానిక్ వంతెనలు
- సీడ్ క్యాపిటల్‌పై సింగపూర్ ప్రభుత్వంతో తిరిగి చర్చలు
- జాతీయ రహదారికి అనుసంధానంగా ఈ-5,11,13,15 రోడ్లు
- సీఆర్డీఏ సమావేశం నిర్ణయాలు వెల్లడించిన మంత్రి నారాయణ



అమరావతిఅమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. గతంలో సీఆర్డీఏలో 778 మంది ఉద్యోగులను నియమించగా, ప్రస్తుతం వారిలో 249 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పుడు మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు నిర్ణయించామన్నారు. సీఆర్డీఏలో గతంలో 47 మంది కన్సల్టెంట్లు ఉండే వారని, వారిలో 15 కన్సల్టెన్సీల పనులు పూర్తి కావడంతో, మిగిలిన 32 మంది కన్సల్టెంట్లను ఇప్పుడు తీసుకోవడానికి అథార్టీ నిర్ణయించిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సీఆర్డీఏ ఉండేలా నిర్ణయించిందని, ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలో మీటర్లకు కుదించిందన్నారు. అయితే పాత ఉత్తర్వుల మేరకు సీఆర్డీఏ పరిధి ఉండాలని సమావేశంలో నిర్ణయించారన్నారు. సీఆర్డీఏ పరిధి నుండి ఎక్కువ భాగం తీసేసి పల్నాడు, బాపట్ల అథారిటీలు ఏర్పాటు చేశారన్నారు. ఆ అథారిటీలు అలాగే ఉంటాయని, వాటిలోని సీఆర్డీఏ భాగాన్ని మాత్రం వెనక్కి తీసుకుంటామన్నారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల మేర ఉండేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించామన్నారు. అయితే ఇందులో 54 చదరపు కిలోమీటర్ల పరిధిలోని నాలుగు గ్రామాలను గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపారన్నారు. ఈ 54 చదరపు కిలోమీటర్లను తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలిపేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు

గతంలో తమ ప్రభుత్వం సెంట్రల్ డివైడర్‌తో నాలుగు లైన్ల కరకట్ట రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదిస్తే, గత ప్రభుత్వం ఆ రోడ్డును రెండు లైన్లకు కుదించిందన్నారు. గతంలో నిర్ణయించినట్లుగానే కరకట్ట రోడ్డును నాలుగు లైన్లుగా నిర్మించేందుకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు.

క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే, అంత వరకు కరకట్ట రోడ్ నిర్మాణం ఉంటుందన్నారు. 217 చదరపు కిలోమీటర్ల కోర్ క్యాపిటల్ సిటీలో తూర్పు నుండి పడమరకి ఒక రహదారి గ్రిడ్ ను ఏర్పాటు చేసి దాన్ని జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయించామన్నారు. అయితే ఆ రహదారి గ్రిడ్ కు అనుసంధానంగా ప్రతి కిలో మీటర్ కు ఉండే రోడ్లలో ఈ-5,11,13,15 రోడ్లను కూడా జాతీయ రహదారికి అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని తాజాగా తీసుకున్నామన్నారు. అదే విధంగా ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్లు, ఈస్టర్న్ బైపాస్ రోడ్డు వస్తున్నాయని, ఇప్పటికే చేపట్టిన వెస్టర్న్ బైపాస్ రోడ్డు త్వరలో పూర్తవుతుందని తెలిపారు. వీటన్నింటినీ అనుసందానం చేస్తూ కృష్ణా నదిపై ఆరు ఐకానిక్ బ్రిడ్జిలు వస్తున్నాయని తెలిపారు.

### మరో రెండేళ్ల గడువు

రాజధానిలో భూములు కేటాయించిన సంస్థలకు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు మరో రెండేళ్ల పాటు గడువు పొడిగించామన్నారు. అమరావతి ప్రాంతంలో దాదాపు 130 సంస్థలకు భూములను కేటాయించామని, ప్రస్తుతం వారి పరిస్థితి ఏమిటని తెలుసుకునేందుకు సీఆర్డీఏ కమిషనర్ ఇప్పటికే వారితో చర్చలు జరిపారన్నారు. త్వరలో తాము కూడా భూములు తీసుకున్న సంస్థలతో సంప్రదింపులు జరపనున్నట్లు మంత్రి తెలిపారు. బిట్స్ పిలానీ వంటి సంస్థలను కూడా రాజధాని ప్రాంతానికి తీసుకు వచ్చేలా ప్రయత్నించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలను కూడా రాజధాని ప్రాంతంలో నిర్మించేలా చూడాలని రాష్ట్ర ఎంపీలకు సంస్థల వారీగా బాధ్యలను అప్పగించామన్నారు. ఆర్-5 జోన్ విషయం కోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో లీగల్‌గా స్టడీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. అమరావతి పరిధిలో నవ నగరాలు కూడా ఉంటాయని తెలిపారు. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును కూడా తిరిగి ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అమరావతిలో నిలిచిన కట్టడాల సామర్థ్యాన్ని అంచనా వేసే పని హైద్రాబాదు, చెన్నై ఐ.ఐ.టి. నిపుణులకు అప్పగించామన్నారు. హైద్రాబాదు ఐ.ఐ.టి. నిపుణులు శుక్రవారం అమరావతిలో పర్యటించి అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎన్జీవోలు, నాలుగో తరగతి ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణాల సామర్థ్యాన్ని పరిశీలించారన్నారు. బహుశా శనివారం చెన్నై ఐ.ఐ.టి. నిపుణుల అమరావతిలో పర్యటించి అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ, హెచ్ఓడీ టవర్ల నిర్మాణాల సామర్థ్యాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు. నిపుణుల బృందాల నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

- నాణ్యత లేని మద్యం రాష్ట్రంలో ఉండకూడదు
- మద్యం రేట్లు పెంచి దోచుకునే విధానానికి స్వస్తి
- సమగ్ర అధ్యయనం తరువాత కొత్త మద్యం విధానం
- అధ్యయనానికి ఇతర రాష్ట్రాలకు అధికారుల బృందాలు
- సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ
- ఎక్సైజ్ శాఖపై అధికారులతో సమీక్ష

## గత ప్రభుత్వ 'ఎక్సైజ్' అక్రమాలపై..

# సీఐడీ విచారణ



అమరావతి(చైతన్యరథం): ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సీఐడీతో విచారణ జరిపిస్తామని సీఎం చంద్రబాబునాయుడు మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే దీనిపై నిర్ణయం తీసుకున్న కారణంగా గత 5ఏళ్లలో జరిగిన లావాదేవీలపై అన్ని ఫైళ్లు సీజ్‌చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే సీఐడీ విచారణకు ఎక్సైజ్‌శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. ఊహించని స్థాయిలో 5ఏళ్లలో మద్యంలో అక్రమాలు జరిగాయని... దీనిపై అన్ని లావాదేవీలు సీఐడీకి అందించాలన్నారు. ఎక్సైజ్‌శాఖపై శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలుతీసే నాణ్యతలేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు నాణ్యతలేని మద్యం ఏపీలో లేకుండాచేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. మద్యం సేవించేవారితో దానిని మాన్పించడం సాధ్యంకాక పోయినప్పటికీ... తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే నాసిరకం మద్యం అందుబాటులో లేకుండా చేస్తే కొంత వరకు మెరుగైన ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుందన్నారు. నాటి మద్యం ధరలు భరించలేక చాలా మంది గంజాయి, కల్తీ మద్యం, నాటుసారా తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నారని అన్నారు. ఇష్టారీతిన పెంచిన ధరలు పేదల జీవితాలను మరింత నాశనం చేశాయని... ఆ ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. తమకు వచ్చిన ఆదాయాన్నంతా పేదలు మద్యానికే ఖర్చు చేసే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. దీని వల్ల వారి కుటుంబాల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. రేట్లు పెంచి పేదవాడిని దోచుకున్న విధానానికి స్వస్తి పలకాల్సిందేనని స్పష్టం చేశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని సమగ్ర అధ్యయనం తరువాత కొత్త మద్యం విధానం రూపొందించాలని ఆదేశించారు. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం నాలుగు బృందాలు ఏర్పాటు చేయగా... ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక-తెలంగాణ, తమిళనాడు - కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లి అధ్యయనం చేయనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, షాపులు, బార్లు, ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ఈ నెల 12వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ఆదేశాలు జారీ చేశారు.

కొత్త మద్యం విధానంపై వచ్చే ప్రతిపాదనలను కేబినెట్‌లో చర్చిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. పొరుగు రాష్ట్రాల మద్యం మన రాష్ట్రంలోకి రాకుండా చూడాలని, గంజాయి విషయంలో కూడా ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. మద్యం విధానం ఆదాయం కోణంలో కాకుండా....అవకతవకలకు అవకాశం లేని విధంగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ

## అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



- పౌర సరఫరాల శాఖను అప్పుల్లో ముంచేశారు
- రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు ఇవ్వాలి
- పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో ధరల నియంత్రణ
- పౌరసరఫరాల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి(చైతన్యరథం): రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణలో సమూల మార్పులు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సరఫరాల శాఖపై శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రైతులకు ధాన్యం సేకరణ సొమ్ము చెల్లింపులోనూ తీవ్ర జాప్యం చేశారని..దీని వల్ల అన్నదాతలు ఇబ్బందులు పడ్డారన్నారు. వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను తీవ్ర ఇక్కట్ల పాలుచేశారన్నారు. 2019 ముందు వరకు పౌరసరఫరాల శాఖ అప్పులు రూ.21,622 కోట్లు కాగా....5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆ అప్పులను రూ.41,550 కోట్లకు తీసుకువెళ్లి ఈ శాఖను నాశనం చేసిందన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ సమన్వయంతో పనిచేస్తే ధరల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం పౌర సరఫరాల శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు, బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ లో కందిపప్పు ధర రూ.180 రూపాయలు ఉంటే....ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ.150లకు, బియ్యం కూడా కేజీ రూ.48లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగానే రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు తక్కువ ధరకు అమ్మాలని అధికారులకు సీఎం సూచించారు.

గత తెలుగుదేశం హయాంలో రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేవాళ్లమని, గత వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని, వాటిని మళ్లీ పునరుద్ధరించాల న్నారు. బియ్యం డోర్ డెలివరీ అంటూ చేపట్టిన విధానం కూడా లోపభూయిష్టంగా సాగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని....వీధి చివర వాహనం పెట్టి మాత్రమే పంపిణీ చేశారని సీఎంకు అధికారులు వివరించారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ.1,844 కోట్లతో 9,260 వాహనాలు కొనుగోలు చేశారని... అయితే ఆ లక్ష్యం నెరవేరలేదని అధికారులు చెప్పారు. ఈ వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్‌కు వాడుకున్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. వీటి విషయంలో ఎలా వ్యవహరించాలి, రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై పలు ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.



## అమరావతిలో నిర్మాణాలు పరిశీలించిన ఐఐటీ నిపుణులు

అమరావతి: రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాలను హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం పరిశీలించింది. అనంతరం ఐఐటీ ప్రొఫెసర్లు సుబ్రహ్మణ్యం, మున్వర్ బాషా మీడియాతో మాట్లాడారు. భవనాల పటిష్టత, సామర్థ్యం నిర్ధారణకు మరికొంత సమయం పడుతుందన్నారు. భవనాల ప్రస్తుత స్థితి, నిలిచి ఉన్న వర్షపు నీటి ప్రభావం, నిర్మాణ సామగ్రి తాజా స్థితిగతులను అంచనా వేయాల్సి ఉంటుంది. సాంకేతికంగా వాటిని పూర్తిగా పరిశీలించాక ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం. నివేదికకు ఎంతకాలం పడుతుందన్నది ఇప్పుడే స్పష్టంగా చెప్పలేం. సాధ్యమైనంత త్వరగానే ప్రభుత్వం, సీఆర్డీఏకు అందిస్తామని తెలిపారు.

### వైసీపీ ఇసుక అక్రమాలపై విచారణ

## 31కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

ఢిల్లీ: వైసీపీ హయాంలో ఏపీలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం, కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్లు దాఖలు చేశాయి. అనంతరం సుప్రీంకోర్టు విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. ఇప్పటికే 8 జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. తనిఖీల్లో తేలిన విషయాలన్నీ కోర్టు ముందు ఉంచామని అదనపు సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన జేపీ వెంచర్స్‌ను వదిలి పెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

### ఒక్కరోజులో 97 శాతం పింఛన్ల పంపిణీ..

## సీఎం చంద్రబాబు సంతృప్తి

- ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు కూడా 1నే అందించాం
- పనిచేయించుకోవటమే కాదు.. ఉద్యోగుల సంక్షేమం కూడా పట్టించుకుంటాం
- రాష్ట్ర పునర్నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర కీలకం
- కలిసి పనిచేసి రాష్ట్ర భవిష్యత్‌ను మారుద్దామని పిలుపు

అమరావతి(చైతన్యరథం): లబ్ధిదారులకు ఇళ్లవద్దనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. 1వ తేదీనే ఇంటి వద్ద రూ. 2,737 కోట్లతో 64 లక్షల మందికి పెంచిన పింఛన్ల పంపిణీ చేయటం ఎంతో సంతృప్తినిచ్చింది.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 97.54 శాతం పింఛన్లు అందించాం.. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల ఆర్థిక భద్రత మా బాధ్యత. పెరిగిన పింఛను ఆ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు అంటే... ప్రభుత్వంలో భాగం. ప్రజలకు ఏ మంచి చెయ్యాలన్నా వారే కీలకం. అలాంటి వర్గానికి కూడా 1వ తేదీనే జీతాలు అందజేశాం. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా... అనేక సమస్యలు ఉన్నా రూ.5300 కోట్లు విడుదల చేసి వారికి దక్కాల్సిన జీతం 1 తేదీనే చెల్లించాం. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారుల పాత్ర ఎంతో కీలకం. ఉద్యోగులతో పని చేయించుకోవడమే కాదు వారి సంక్షేమం చూసే, గౌరవం ఇచ్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. కలిసి కష్ట పడదాం... రాష్ట్ర భవిష్యత్తును మారుద్దాం అని ఉద్యోగులను సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## తెలుగుజాతి గౌరవం పింగళి

### సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి(చైతన్యరథం): మువ్వన్నెల జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. దేశ జాతీయపతాక రూపకర్తగా భారతజాతి చేతికి ఒక ఆత్మగౌరవ ప్రతీకను అందించారు పింగళి.. అదే సమయంలో తెలుగువారి దేశభక్తి, సంకల్పశక్తి ఎలా ఉంటాయో నిరూపించి తెలుగుజాతికి ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టారు.. ప్రతి ఒక్కరు గర్వించే, నిత్యం స్ఫూర్తిని చాటే మువ్వన్నెల జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహనీయుని దేశసేవను స్మరించుకుందామని సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

## పింగళి వెంకయ్య స్ఫూర్తిని జాతి మరువదు: పవన్

అమరావతి(చైతన్యరథం): మన దేశానికి జాతీయ పతాకాన్ని అందించి నిత్య స్ఫూర్తి ని రగిలించిన దివంగత పింగళి వెంకయ్యను జాతి ఎన్నటికీ మరువదని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆ మహ నీయునికి అంజలి ఘటిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్య మ కాలంలో మన దేశానికి ఒక కేతనం ఉండాలనే తపనతో వెంకయ్య మువ్వన్నెలతో పతాకాన్ని తీర్చిదిద్దారని, ఆ జెండా నాడు, నేడు, ఎన్నడూ మన కీర్తి కేతనంగా ఎగురు తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఆ జెండాకు సెల్యూట్ చేసిన ప్రతిసారి వెంకయ్య స్ఫురణకు వస్తూనే ఉంటారని ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు ఎన్టీఆర్ భవన్‌కు సీఎం చంద్రబాబు

- ప్రజల నుండి వినతుల స్వీకరణ
- పార్టీ నేతలు, శ్రేణులకు అందుబాటులో

అమరావతి(చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు రానున్నారు. ఉదయం 11 గంటల నుంచి పార్టీ నాయకులకు, శ్రేణులకు అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ విషయాన్ని గమనించాలని ఎమ్మెల్సీ, కేంద్ర కార్యాలయం కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# సమగ్ర ప్రణాళికతో సమూల మార్పులు



- ఏడాదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి
- లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి
- అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి
- మహిళా-శిశు సంక్షేమశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మహిళలు, చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశుమరణాలు,మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై చర్చించారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని... అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని... వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.

### రైతులకు పగటిపూటే

# 9 గంటల నాణ్యమైన విద్యుత్

### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



- ఫీడర్ల సామర్థ్యం పెంపుతో పాటు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలి
- సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యతనివ్వాలి
- కేంద్ర సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి
- విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖపై శుక్రవారం సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, లోటును భర్తీ చేసేందుకు ఇతర గ్రిడ్ల నుండి కొనుగోలు చేస్తున్న విద్యుత్‌కు అవుతున్న వ్యయం, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా థర్మల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, త్వరలో అందుబాటులోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీక్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎంకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏవీ రాజమౌళి, ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జెఎండీ కీర్తి, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జే నివాస్, కేపీఎంజీ ప్రతినిధి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 50 రోజుల్లో 10వేలకు పైగా అర్జీలు

- అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అర్జీదారులందరికి న్యాయం జరిగేలా చర్యలు
- మంత్రి గొట్టిపాటి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టీకరణ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ





అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చి వినతి పత్రాలు ఇస్తున్న ప్రజలకు న్యాయం జరిగేలా, గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి, కింది స్థాయిలో పరిష్కారం కాని వాటిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నామన్నారు. నాయకులు అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే 10వేలకు పైగా అర్జీలు అందాయన్నారు. ప్రతి అర్జీని సంబంధింత శాఖలకు, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు పంపి... పరిష్కరించి, ఆ పరిష్కార ఫలితాన్ని మళ్లీ అర్జీదారునికి తెలియజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల మన్ననలు చూరగొనేలా నడుచుకొంటామని వారు పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వ హించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిపాటి, పల్లా.. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. విద్యుత్ సమస్యలతో పాటు, వివిధ సమస్యలపై పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ వినతులను అందించారు. కొందరు నాయకులు.. నామినేటెడ్ పదవులకోసం రాష్ట్ర అధ్యక్షుడికి వినతి పత్రాలు సమర్పించారు.

తన బిడ్డ చుండూరు కృష్ణతేజకు 90 శాతం అంగ వైకల్యం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని, కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న తనబిడ్డపై దయ ఉంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి ముందు కృష్ణతేజ తండ్రి చుండూరి బాబు వాపోయారు. వెంటనే స్పందించిన మంత్రి పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

తన కొడుకు పూర్తిగా 100 శాతం అంగవైకల్యంతో ఉన్నా గతంలో దివ్యాంగ పింఛన్ ఇవ్వలేదని, అప్పటి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సంతకం పెట్టించుకురావాలని అధికారులు చెప్పటంతో ఆయన వద్దకు వెళితే సంతకం పెట్టలేదని పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం వాలే వీర నాగేశ్వరరావు వాపోయారు. టీడీపీకి చెందిన వారమనే కారణంతోనే అప్పట్లో పింఛన్ మంజూరు చేయలేదన్నారు. తన కొడుకు ఆరోగ్యం సక్రమంగా లేదని, పూర్తి అంగవైకల్యం జాబితాలో పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.

తన బిడ్డ సునీల్‌కుమార్‌ను నవజీవన సంస్థకు చెందిన వ్యక్తి తీసుకెళ్లి ఎన్నారై ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు తీశారని, ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఏకైక కుమారుడిని చంపేసి అతని అవయువాలు తీసుకున్నారని, పోస్టుమార్టం చేసి నిజాలను బయట పెట్టాలని.. విజయవాడకు చెందిన నిర్మల కుమారి వాపోయింది. ఆమెకు ప్రభుత్వ పరంగా సాయం చేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.

గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని అసలు పట్టించుకోలేదని, అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినందున సీఎం చంద్రబాబు తమపై దయ చూపి తమ సమస్యను పరిష్కరించాలని అగ్నిగోల్డ్ బాధితులు గ్రీవెన్స్‌లో వినతి అందించారు.

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరుకు చెందిన ఆకుల నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ నేతల దౌర్జన్యాలతో తాను ధాన్యం అమ్ముకోలేకపోతున్నానన్నారు.వడ్డీలకు డబ్బుతెచ్చుకుని వడ్ల వ్యాపారం చేస్తున్న తాను వైసీపీ నేతల దుర్మార్గంతో తీవ్రంగా నష్టపోతున్నానని, దయచేసి ధాన్యం అమ్ముకు నేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం సూదివారిపాలెం, అంబటివారిపాలెం గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ... ఈ రెండు గ్రామాలకు ఒకటే మంచినీటి చెరువు ఉందని... దాంట్లో కొందరు చేపలు పెంచుతూ రసాయనాలు, జంతుకళేబరాలను వేస్తూ తాగునీటిని కలుషితం చేస్తున్నారన్నారు. కలుషిత నీటితో చర్మవ్యాధులు, అతిసార, డెంగ్యూ లాంటి వ్యాధుల బారిన పడుతున్నామని ఆ రెండు గ్రామాల ప్రజలు వాపోయారు. దాన్ని అరికట్టి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలని కోరారు. వాటర్ ట్యాంక్ ఫిల్టర్ బావి పునర్నిర్మాణం చేయాలని కోరారు. గ్రామంలో హిందూ శ్మశాన వాటిక పల్లంలో ఉండటంతో దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉందని, నీటి వసతి కూడా లేదని, ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నరసాపురం మండలం ఎల్‌బి చెర్ల గ్రామానికి చెందిన పసుపులేటి కనకదుర్గ అనే మహిళ ఫిర్యాదు చేస్తూ... తోట లక్ష్మణకుమార్ అనే వ్యక్తి వలన తన భర్తకు తాను విడాకులు ఇవ్వవలసి వచ్చిందని తెలిపారు. తరువాత తోట లక్ష్మణ్‌కుమార్ తనను పెళ్లి చేసుకుని, కొంత కాలానికి.. తానెవరో తెలియదంటూ వెళ్లి పోవాలని గొడవపెడుతున్నాడని వాపోయింది. ముగ్గురు పిల్లలు ఉన్న తనకు న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు.

గతంలో తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల సందర్భంగా హనుమంతాపురం గ్రామం బూత్‌నెంబర్ 195 లో వైసీపీ నాయకులు దొంగఓట్లు వేస్తుంటే అడ్డుకున్నందుకు అప్పటి ఎస్సై చంద్రమౌళి తనను తీవ్రంగా దుర్భాషలాడి తన వయసును కూడా పట్టించుకోకుండా అవమానించాడని టీడీపీ నాయకుడు జె.వి రమణయ్య నాయుడు గ్రీవెన్స్‌లో ఫిర్యాదుచేశారు.నాడు దొంగఓట్లకు సహకరించిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏఎన్ఎమ్ నుండి జీఎన్ఎమ్ శిక్షణ కోసం వచ్చిన తమకు రెండు సంవత్సరాలపైన శిక్షణఇచ్చి పరీక్ష నిర్వహించారని, అందులో అందులో 84 మందిని అనర్హులుగా ప్రకటించారని, మళ్లీ పరీక్ష నిర్వహించి తగు న్యాయం చేయాలని రాజమండ్రి నుండి వచ్చిన ఏఎన్‌ఎమ్‌లు విజ్ఞప్తి చేశారు. అలాగే తమకు పనికి తగిన వేతం ఇవ్వడం లేదని ఏఎన్ఎమ్2లు ఫిర్యాదు చేశారు. పనికి తగిన వేతం వచ్చేలా చేయాలని గ్రీవెన్స్‌లో వినతి పత్రాన్ని అందించారు.

తాను గుంటూరు జిల్లాలోని దాసరిపాలెం ఐటీసీ కంపెనీలో పనిచేస్తుండగా తన చేతి వేళ్లు తెగిపోయాయని, చేతివేళ్లు నష్టపోయిన తనకు కంపెనీ నష్టపరిహారం చెల్లించేందుకు నిరాకరిస్తోందని, తనకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం పల్లపాడు గ్రామానికి చెందిన సాయి మహేష్ విజ్ఞప్తి చేశాడు.

ఏపీ ట్రాన్స్ కో నెల్లూరు సర్కిల్, 220 కేవీ ఆత్మకూరు, 220 కేవీ రాచర్లపాడు, 132 కేవీ వింజమూరు సబ్‌స్టేషన్లలో తొలగించిన తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మంత్రిని కలిసి సంబంధిత కార్మికులు విజ్ఞప్తి చేశారు.

తమకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని ఏపీసీఎన్ఎఫ్(ప్రకృతి వ్యవసాయం) సిబ్బంది వినతి పత్రం సమర్పించారు. 18 నెలలుగా తమకు జీతాలు రాలేదని తెలిపారు. జీతాలు అడిగితే బాపట్ల జిల్లా డీపీఎం దుర్భాషలాడుతుందని, తమకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని వారు కోరారు.



కడప జిల్లాలో మండల కేంద్రమైన వేముల గ్రామానికి చెందిన బేరి దేవభూషణం విజ్ఞప్తి చేస్తూ.. తాను 2017వ సంవత్సరంలో చిన్నతోట కృపారావు నుండి ఇల్లు కొన్నానని తెలిపారు. దానికి సంబంధించి పూర్తి డబ్బులు చెల్లించినా కృపారావు, పార్థసారథిరెడ్డి అనే వ్యక్తి కుట్ర పూరితంగా ఇంటిని రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన ఒక మహిళ రూ.20,000లకు చెందిన తన ఫోన్‌ను రూ.2000లకు ఒకరి దగ్గర తాకట్టు పెట్టానన్నారు.ఆడబ్బులు తిరిగి చెల్లించినా తన ఫోన్ ఇవ్వడంలేదని ఫిర్యాదు చేశారు.తన ఫోన్ ఇప్పించాలని గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.

పార్టీకోసం పనిచేసిననేతలు నామినేటెడ్ పదవులను ఆశిస్తూ పెద్ద ఎత్తున తరలివచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అర్జీలు అందజేశారు. తాము పార్టీ కోసం చేసిన కష్టాన్ని గుర్తించి తగిన నామినేటెడ్ పదవిని ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

వైసీపీ నేతల భూ కబ్జాలు, భూ ఆక్రమణలు, అర్హత ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ రాని వారు, విద్యుత్ లైన్ సమస్యలు. విద్యుత్ అధికారుల ఆగడాలు, కళాకా రుల సమస్యలు, ఇసుక పాలసీ, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల సమస్యలు, బదిలీల కోసం ఉద్యోగులు.. ఇలా వందల మంది అర్జీదారులు వినతులు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని నేతలను కోరారు.





పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### వేగంగా అడుగులు!

[illegible]

## పించనులపై పిశాచాల ప్రకోపం..

# ఎన్నాళ్లీ.. ఏడుపులు!?

[illegible]

–ప్రవవి

[illegible]

## మాటకు మాట





[illegible]

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తికి చర్యలు

- దగదర్తి విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తాం
- మత్స్యకారులకు బోట్లు అందించేందుకు చర్యలు
- నెల్లూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెడతాం
- సీఎం దృష్టికి తీసుకెళ్లి పనులపై ముందుకెళతాం
- జగన్ పాలనలో ప్రాజెక్టులను అటకెక్కించారు
- మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు జిల్లా, జువ్వలదిన్నె (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, దేవదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను శుక్రవారం వారు పరిశీలించారు. నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనుల వివరాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో అనేకమంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందు చూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల పాటు పనులను ఎక్కడిక క్కడ నిలిపేశారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారని, జగన్‌రెడ్డిపాలనలో నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద నిలిచిపోయిన ప్రతి పనికి సంబంధించి అధికారుల వద్ద పూర్తిస్థాయి వివరాలు సేకరించామని, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామని వివరించారు. రానున్న మూడు నెలల్లో పెండింగ్ పనులను ఏ విధంగా పూర్తిచేయాలో కసరత్తు చేస్తామని చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా ఉన్నారని వివరించారు. నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ఈ జిల్లాకు మూడు జాతీయ రహదారులు అనుసంధానమై ఉన్నాయని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరు జిల్లాకు అనేక పెట్టు బడులు వచ్చే అవకాశం ఉందని వివరించారు. దీనివల్ల రాష్ట్రం అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని, ఈ విషయాలపై ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

### పెండింగ్ పనులపై అధికారులతో మంత్రుల సమీక్ష

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పెండింగ్ పనులపై మంత్రులు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక టీడీపీ నేతలు, తదితరులతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ దగ్గర సమీక్ష నిర్వహించారు. పెండింగ్ పనులు, పూర్తయిన పనులపై చర్చించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన వివరాలతో రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మెరుగైన బోట్లు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దీనికోసం ప్రభుత్వం నుంచి వారికి ఏమేమి చేయగలమో అవన్నీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిస్థాయిలో మత్స్యాకారులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. అవసరమైన మార్పులు, చేర్పులపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిషింగ్ హార్బర్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రి జనార్దన్‌రెడ్డి ఆదేశించారు.

### విమానాశ్రయం శంకుస్థాపన స్థలం పరిశీలన

నెల్లూరు జిల్లా దగదర్తి వద్ద 2019 జనవరి 6న ముఖ్యమంత్రి చంద్రబాబు అంతర్జాతీయ విమానాశ్రయం కోసం శంకుస్థాపన చేసిన స్థలాన్ని మంత్రులు పరిశీలించారు. విమానాశ్రయం పనులు నిలిచిపోవడానికి కారణాలు, పనులు ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. విమానాశ్రయానికి సంబంధించిన స్థలాలు, వాటికి సంబంధించిన కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు మంత్రులకు వివరించారు.ఆ సమస్యలను పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కలెక్టర్‌ను కోరారు. రానున్న ఐదేళ్లలో నెల్లూరు జిల్లాలో విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు తన వంతు కృషిచేస్తానని ఆనం వివరించారు.



## రైతులకు రాయితీపై తక్షణమే బిందు సేద్యం పరికరాలు

- వైసీపీ ప్రభుత్వం రూ.1167 కోట్లు బకాయి పెట్టింది
- వాయిదాల వారీగా ఆయా కంపెనీలకు చెల్లిస్తున్నాం
- జగన్ ప్రభుత్వం బిందు సేద్యాన్ని నిర్వీర్యం చేసింది
- ఈ ఏడాది 3 లక్షల హెక్టార్లలో సాగుకు ప్రోత్సాహం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం):రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు తక్షణమే బిందు సేద్యం పరికరాలు రాయితీపై అందించాలని, అందుకు శుక్రవారం నుంచే రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాయితీపై బిందు సేద్యం అమలుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. జగన్ ప్రభుత్వనిర్లక్ష్యంతో రాష్ట్రంలో బిందు సేద్యం నిర్వీర్యమైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.1167కోట్ల బకాయిలు పెట్టిందని రైతులకు తక్షణమే బిందుసేద్యం అమలు చేయాలనే సంకల్పంతో కంపెనీలకు బకాయిలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బకాయిల్లో రూ.176 కోట్లు విడుదల చేశామని, వాయిదా పద్ధతిలో త్వరలోనే మిగిలిన బకాయిలు కంపెనీలకు చెల్లిస్తామని వెల్లడించారు. జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా అందించే బిందు సేద్యం ఫండ్ (మైక్రో ఇరిగేషన్ ఫండ్) కూడా సద్వినియోగం చేసుకోలేదని అన్నారు. ఈ ఏడాది 3 లక్షల హెక్టార్లలో సాగుకు రాయితీపై బిందు సేద్యం అమలు చేసేందుకు లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. తద్వారా రాష్ట్ర రైతాంగానికి ప్రత్యక్షంగా పరోక్షంగా రూ.3450 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని అన్నారు.

### జగన్ ప్రభుత్వం బిందు సేద్యాన్ని నిర్వీర్యం చేసింది

2004లో అప్పటి ప్రధాని వాజ్‌పేయి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశ వ్యాప్తంగా బిందు సేద్యం అభివృద్ధి చేసేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారని అన్నారు. 2015-2018 మధ్య దేశంలోనే బిందు సేద్యం అమలులో ఆంధ్రప్రదేశ్ 17.6శాతం భాగస్వామ్యంతో ప్రథమ స్థానంలో ఉంటే జగన్‌రెడ్డి 2019-2023 మధ్య 5.7శాతం భాగస్వామ్యానికి తీసుకుని వచ్చి బిందు సేద్యాన్ని నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. ఉద్యాన సాగులో 55శాతం మాత్రమే బిందు సేద్యం అమలవుతోందని, నూరు శాతం ఉద్యాన సాగులో బిందు సేద్యం అమలు చేసేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు,రైతు శ్రేయస్సు కోసం బిందు సేద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 26జిల్లాల్లో బిందు సేద్యం తక్షణమే అమలుకు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఉద్యాన, మత్స్య శాఖల కార్యదర్శి అహ్మద్‌బాబు, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, ఏపీఎంఐడీపీ ప్రాజెక్టు అధికారి బి.హరనాథరెడ్డి పాల్గొన్నారు.

## క్రిస్టియన్ ఆస్తులకు టీడీపీతోనే రక్షణ



- పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం కుమార్ స్పష్టీకరణ
- మంత్రి కొలుసు పార్థసారథికి క్రిస్టియన్లు ఘన సన్మానం

నూజివీడు(చైతన్యరథం): నూజివీడు నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై మంత్రి పదవి దక్కించుకున్న కొలుసు పార్థసారథిని ఫాధర్ లామా జయరాజు ఆధ్వర్యంలో నూజివీడు ఆర్‌సిఎం చర్చిలో శక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంతో పోల్చుకుంటే ఇటీవల జరిగిన ఎన్నికల్లో క్రిస్టియన్ మైనారిటీలు కూటమి అభ్యర్థులకు భారీగా ఓట్లు వేసి గెలిపించారని.. కూటమి విజయంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుతున్నానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నీలం కుమార్ మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంలో క్రిస్టియన్ ఆస్తులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనే క్రిస్టియన్ మైనారిటీ ఆస్తులు భద్రంగా ఉంటాయని తెలిపారు. 2014-19 కాలంలో టిడిపి ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని..ఆ తర్వాత వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం వాటిని రద్దు చేసి క్రిస్టియన్లకు తీరని ద్రోహం చేసిందన్నారు. జగన్ రెడ్డి రద్దు చేసిన క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమ పథకాలు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో మిగతా వర్గాలతో పాటు క్రిస్టియన్లపైనా దాడులు దాడులు జరిగాయన్నారు. క్రిస్టియన్లపై దాడులు, వారి సమస్యలపై ఓ నివేదిక తయారు చేసి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళతామన్నారు.

## ఒకరి అవయవదానంతో

# మరో 8 మందికి పునర్జన్మ





- దాతలు ముందుకు వస్తే అనేకమంది జీవితాల్లో వెలుగులు
- మంచి ఆలోచనతో ముందుకు రండి... అవగాహన పెంచండి
- ఏటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోయి మరణిస్తున్నారు
- దాతల అంత్యక్రియలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొనేలా చర్యలు
- కుటుంబసభ్యులకు ప్రశంస, ఆర్థికసాయం అందేలా చూస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
- తన అవయవదానానికి అంగీకారం తెలుపుతూ సమ్మతి పత్రం

విజయవాడ(చైతన్యరథం): అవయవదానం చేస్తే ఒక్కొక్కరు 8 మందికి ప్రాణదానం చేయవచ్చని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. జీవన్‌దాన్ ఆధ్వర్యంలో జాతీయ అవయవ దాన వారోత్సవాల్లో భాగంగా అవయవ దానంపై శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి హాజరై ప్రసంగించారు. సాటి మనిషి ప్రాణం నిలబెడితే ఆ దైవం కూడా వారి వెంట ఉంటాడని గుర్తు చేశారు. తీసుకోవడానికి లేని ఇబ్బంది ఇవ్వడానికి ఎందుకు అడ్డం వస్తుందని ప్రశ్నించారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 260 మంది అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారని వారికి అభినందనలు తెలిపారు.

### 90 వేల మంది ఎదురుచూపులు

ఇప్పటికీ రాష్ట్రంలో 90వేల మంది అవయవదానం దాతల కోసం ఎదురుచూస్తున్నారని, ఏటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో చాల స్వల్పంగా అవయవదాన రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, దేశ నిష్పత్తి 0.9ఉండగా రాష్ట్రం నిష్పత్తి 0.3 ఉందని గుర్తుచేశారు. కిడ్నీ మార్పిడి కోసం 2600 మందికి పైగా ఎదురు చూస్తున్నారని, డయాలసిస్ సెంటర్ల కోసం పెద్దసంఖ్యలో అభ్యర్థిస్తున్నారన్నారు. యాక్సిడెంట్లు, సాధారణంగా బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను దానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

### ఐదేళ్లలో 913 మందికి ట్రాన్స్‌ప్లాంటేషన్

ఈ ఐదేళ్లలో 913మంది అవయవాలు ట్రాన్స్ ప్లాంటేషన్ చేశామని,ఈ ఏడాది ఇప్పటి వరకు 128 మందికి అవయవాలు మార్చగలిగామని, ఈఏడాది 200 లక్ష్యంగా నిర్ణయించుకున్నామని, దాతలు ముందుకు వస్తే ఇంకా ఎక్కువ సంఖ్యలో అవయవాలు అవసరమైనవారికి అందించివారి ప్రాణాలను కాపాడతామన్నారు. జీవన్‌దాన్‌కు వయసుతో సంబంధంలేదని, ఆరోగ్యంగా ఉంటేచాలన్నారు.అవయవదానం చేసేలా దాతలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, అధికారులు, వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

### దాతల కుటుంబసభ్యులకు ఆర్థికసాయం

ఎన్జీవో సంస్థలు, వైద్యశాలలు తమ పరిధిలో కూడా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు విజన్ ఉన్న నాయకులని వారి సహకారంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు. ఇప్పటి వరకు అవయవదానం చేసినవారి అంత్యక్రియల్లో వైద్యులు, వాలంటీర్లు పాల్గొని వీరవందనం చేస్తున్నారని, ఇకపై వారితో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని వీరవందనం సమర్పించేలా సీఎంతో మాట్లాడతానని చెప్పారు. అలాగే అవయవదానం చేసిన కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రంతో పాటు ఆర్థిక సాయం కూడా అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

### మంత్రి అవయవదానానికి అంగీకారం

జాతీయ అవయవదానం దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న కేంద్రం అందించే అవార్డుకు మన రాష్ట్రం ఎంపికైందని ఇది సంతోషకరమైన విషయమన్నారు. రాజకీయ పార్టీలు సైతం తమ వంతుగా సభ్యత్వాలు స్వీకరించే సమయంలో వారి కార్యకర్తలకు అవయవ దానంపై అవగాహన కల్పించి వారచేత ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. వేదిక సాక్షిగా మంత్రి తన అవయవదానానికి సమ్మతి తెలిపారు. అందుకు అవసరమైన ప్రొసీజర్‌ను అప్పటికప్పుడే పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు.

### ఆరోగ్య శాఖను జగన్ అనారోగ్య శాఖగా మార్చారు

ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్ మూటగట్టుకున్నారని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ తీసేశారని విష ప్రచారం చేస్తున్నారని... కానీ ఎన్టీఆర్ వైద్య సేవగా పేరు మార్చామని వివరించారు. ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు గత ప్రభుత్వంలో బకాయిల వలన నిలిపివేస్తామని లేఖ రాస్తే దానికి ఒక పత్రికలో రోజూ విషం చిమ్ముతున్నారని, కానీ గత ఏడాది వారిపాలనలో 14 సార్లు లేఖలు రాశారని గుర్తు చేశారు. రాష్ట్రానికి మంజూరైన 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాలను సైతం పూర్తి చేయలేకపోయారని ఎద్దేవ చేశారు. కనీసం మాజీ సీఎం సొంత జిల్లాలో కూడా మెడికల్ కాలేజీ పూర్తి చేయలేక పోయారన్నారు.

### ప్రాణదాన సంకల్పంతో ముందుకురావాలి

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏటా లక్షల మంది అవయ వాలు పాడైపోయి మృతిచెందుతున్నారని, వారికి ప్రాణదానం చేయాలన్న సంకల్పం ప్రతిఒక్కరూ చేసుకోవడం వల్ల వారికి పునర్జన్మను ప్రసాదించిన వారిమవుతామని వివరించారు. మన రాష్ట్రానికి ఎయిమ్స్ వైద్యశాల ఏర్పాటులో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంతోఉందని, దీంతో కేవలం రూ.10కే ఓపీ సేవలు అందుబాటులోకి వచ్చాయని, అద్భుతమైన ప్రతిభ కలిగిన వైద్యులు అందుబాటులో ఉన్నారని, అతి తక్కువ ఖర్చుతో పూర్తి వైద్య సహాయం పొందవచ్చని తెలిపారు.

### అవయవ దాతల కుటుంబాలకు సన్మానం

విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ గత మూడేళ్లుగా రాష్ట్రంలో విస్తృతంగా అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సినీ ప్రముఖులు నాగార్జున, మురళీమోహన్, జగపతిబాబు తదితరులు అవయవదానానికి సంబంధించి ప్రచార కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారన్నారు. అనంతరం అవయవ దానం చేసిన దాతల కుటుంబ సభ్యులను వేదికపై మంత్రి సన్మానించారు. ముందుగా విజయవాడ ఏలూరు లాకుల నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు వాలంటీర్లు, పట్టణంలోని వైద్యకళాశాలల పారా మెడికల్ స్టాఫ్, నర్సింగ్ స్టాఫ్ వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్‌దాన్ రాష్ట్ర చైర్మన్ డి.ఎస్.వి.ఎల్.నరసింహం, గుంటూరు, విజయవాడ జీజీహెచ్ సూపరింటెండెంట్లు వై.కిరణ్‌కుమార్, డి.వెంకటేశ్వరరావు, వైద్యులు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# 2025 జూన్ నాటికి రామాయపట్నం పోర్టు పూర్తి

- ఎట్టి పరిస్థితుల్లో పనులు శరవేగంగా జరిగేలా చూడాలి
- ప్రగతి కనిపించకపోతే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు
- నిర్మాణాలపై సమీక్షలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాలు
- మరో మంత్రి ఆనంతో కలిసి పోర్టులో పనుల పరిశీలన



రామాయపట్నం / నెల్లూరు (చైతన్యరథం): రామాయపట్నం పోర్టును 2025 జూన్ నాటికి పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పోర్టు నిర్మాణం పనులను శుక్రవారం ఆయన మరో మంత్రి ఆనం రామ నారాయణరెడ్డితో కలిసి పరిశీలించారు. పోర్టు నిర్మాణ కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఉమ్మడిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చేసిన పనుల వివరాలు, చేయాల్సిన పనుల వివరాలు,పెండింగ్ పనుల వివరాలు,పలు సమస్యలను అధికారులు మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్న విషయాన్ని అధికారులకు వివరించారు. ఇప్పటివరకు జరిగిన పనులు ఒక ఎత్తయితే రానున్న కాలంలో ప్రతినెలా పనులపై తప్పనిసరిగా సమీక్ష చేస్తానని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హెచ్చరించారు. పని విధానంలో ప్రోగ్రెస్ కనిపించక పోతే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని గుర్తుచేశారు. భూములకు సంబంధించిన పలు సమస్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సంబంధిత ఉన్న తాధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పోర్టు పనులు శరవేగంగా పూర్తి కావాలని, దానికి అవసరమైన సహకారాలు ప్రభుత్వం నుంచి తీసుకోవాలని సూచించారు. సమీక్షసమయంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటివరకు 51శాతం పనులు పూర్త య్యాయని, రూ.1,300కోట్లు ఖర్చు చేశారన్నారు. పోర్టు నిర్మాణం పూర్తి వ్యయం అంచనా రూ. 4,929.39 కోట్లు కాగా పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుంచి తీసుకున్నామని వివరించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తయితే ఇక్కడ ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.రాష్ట్రానికి కూడా మంచి ఆదాయం సమకూరు తుందని తెలిపారు. రామాయపట్నంపై ప్రతినెలా సమీక్షించి పనులను వేగవంతం చేస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చెప్పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, మారిటైం బోర్డు సీఈవో సి.వి.ప్రవీణ్ ఆదిత్య, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్, కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యావతి, పోర్టు నిర్మాణం ప్రాజెక్టు డైరెక్టర్ పెరుమాళ్లు, జిల్లా స్థాయి అధికారులు, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక టీడీపీ నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో సమాన అవకాశాలు

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- ఎన్నో ఏళ్ల పోరాటాలతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది ... తీర్పు సంతోషకరం



నందిగామ (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం అన్ని తరగతులకూ సమ న్యాయం జరగాలని 1996లో జస్టిస్ రామ చంద్రరాజు కమిషన్ వేసి దేశంలోనే మొదటిసారి ఎస్సీ వర్గీకరణపై ముందడగు వేసిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. సామాజిక న్యాయం గెలవాలనేది టిడిపి సిద్ధాంతమని, అత్యంత నిరుపేదలకు ఫలాలు అందించేందుకు వర్గీకరణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 30 ఏళ్ల కిందటే చంద్రబాబు సామాజిక న్యాయా న్ని అమలు చేశారని లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలు చేయడం వల్ల అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. అన్ని తరగ తులకూ సమన్యాయం జరగాలని వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి నరేంద్ర మోడీ, చంద్రబాబు అండగా నిలిచారన్నారు. దళితులు ఐక్యంగా వుండి అభివృద్ధి సాధించాలని, ఆర్థికంగా సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలని ఆకాంక్షించారు.

## పింగళి తయారు చేసిన జాతీయ పతాకం.. జాతికే గర్వకారణం

**- తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ రూరల్ (చైతన్యరథం): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మన తెలుగువారి కీర్తిని దశదిశలా వ్యాపింప జేసిన త్రివర్ణ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య 148వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెంకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలో వెంకయ్య మనుమరాలు మునిపల్లి ఛాయదేవి స్వగృహం నందు ఆమెను శాలువాతో సత్కరించి పింగళి వెంకయ్యకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పింగళి వెంకయ్య మనుమరాలు ఛాయాదేవిని ప్రత్యక్షంగా కలుసుకుని ఆమెను సత్కరించడం జీవితంలో ఒక అరుదైన అవకాశం.. అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీజీ సూచనపై ఆకుపచ్చ, కాషాయ రంగులుతో పాటు తెలుపు కూడా చేర్చి త్రివర్ణ పతాకాన్ని వెంకయ్య రూపొందించారన్నారు. మధ్యనున్న రాట్నం గ్రామ జీవనాన్ని, రైతు కార్మికత్వాన్ని స్ఫురింపజేస్తుందన్నారు. కార్మిక, కర్షకులపై ఆధారపడిన భారతదేశం, సత్య హింసలను ఆచ రించడంతో సుభిక్షం గా ఉంటుందని మన ఆశయం. ఆ ఆశయ చిహ్నమే మన త్రివర్ణ పతాకమన్నారు. ఆగస్టు 2న ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



ముమ్మిడివరం నగర పంచాయతీలో ఉన్న డాక్టర్ ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకములు అందజేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు). ఈ కార్యక్రమంలో ఎన్డియే నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఎమ్మెల్యే రాము ఆకస్మిక తనిఖీ

- రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- ప్రభుత్వ హాస్పిటల్లో సమస్యలు తలెత్తితే.. ప్రజా వేదికలో ఫిర్యాదు చేయాలి
- రోగులు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా హాస్పిటల్ ఓపి రిజిస్టర్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే... సక్రమంగా మందులు అందుతున్నాయా లేదా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో ఇటీవల గర్భిణీ స్త్రీ మృతి చెందడంతో.... ఆ విషయమే వైద్యుల వివరణను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. గైనకాలజిస్ట్ వార్డులో అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి. పరీక్షలు చేయించుకు నేందుకు హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. చికిత్సలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన, హాస్పటల్లో సమస్యలు తలెత్తిన ప్రజా వేదిక తన కార్యాలయం దృష్టికి తీసుకువస్తే తక్షణ చర్యలు తీసుకుంటా మంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. హాస్పటల్లో ఉన్న పూర్తిస్థాయి సమస్యలను లిఖితపూర్వకంగా రాసి తను దృష్టికి తీసుకువస్తే.... పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సూపరిండెంటెంట్ ఇందిరా దేవితో ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని.. ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు, చికిత్సలు అందించడమే లక్ష్యంగా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండడంతో పాటు వైద్య సేవలు అందేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని.. హాస్పిటల్ అభివృద్ధిపైనే జిల్లా అధికారులతో శనివారం సమావేశం అవుతున్నట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లోని వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

**- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని పెద్ద రామాలయం సమీపంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల సభలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది అన్నారు. తల్లిపాలతో బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి మంచి పోషణ లభిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలకు, బాలింతలకు, బాలికలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పరంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు

**- పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, బోధనపై ఆరా**



గన్నవరం (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం మధ్యాహ్నం విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు గ్రామంలో గల ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు కావలసిన నిధులు విడుదల చేసి విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం దేశప్రజల హర్షించదగ్గ పరిణామం

**- జి. వెంకటశివుడు యాదవ్**



అనంతపురం (చైతన్యరథం): భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ అమలుకు అనుకూలంగా తీర్పునివ్వడం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ రోజు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం అర్ అండ్ బీ అతిథిగృహంలో ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు మరియు దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బడుగులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించారు, అదే ఆశయంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముందుచూపుతో ఎస్సీలలో వెనుకబడివున్న వారికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణకు 30 ఏళ్లకు ముందే ఒక కమిషన్ వేశారు, తిరిగి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పునివ్వడం ఆనంద దాయకమని పేర్కొన్నారు. ఈ వర్గీకరణ పోరాటానికి ఎంఆర్‌పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం అభినందనీయం, తెలుగుదేశం పార్టీ కూడా వెనుకబడిన వర్గాలకు మెలసి చేయలేనే సంకల్పంతోనే ఆనాడు వర్గీకరణకు చంద్రబాబు నాయుడు అనుకూలంగా వ్యవహరించడం, ఆనాడు ప్రారంభించిన ఉద్యమంలో ఎంతో మంది నాయకులు పాల్గొన్నారు. ఆ సమయంలో ప్రస్తుత మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కూడా ఉన్నారు, ఆ పోరాట స్ఫూర్తితోనే ఈనాడు పార్టీ ఆయన్ను ఎమ్మెల్యేను చేసింది. ఈ వర్గీకరణ వల్ల వెనుకబడిన మాదిగ సామాజికవర్గంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని, ముఖ్యంగా అందులో ఉన్న 59 ఉప కులాలకు కూడా మేలు జరుగుతుందని తెలిపారు. సుప్రీం కోర్టు నిర్ణయాన్ని ఈ కూటమి ప్రభుత్వం త్వరలో అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పట్టణం తెలుగు దేశం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## అనధికార లే అవుట్ లు వేసి ప్రజలను మోసం చేస్తే సహించను

- శానిటేషన్, టిడ్కో గృహాలు, మంచి నీటి సరఫరా ప్రథమ ప్రాధాన్యాలు
- టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి



చిలకలూరిపేట (చైతన్యరథం): పట్టణంలో ప్రజల మౌలిక సదుపాయల కల్పనే ప్రథమ ప్రాధాన్యాలుగా పెట్టుకున్నానని, వాటిని గాడిలో పెట్టే వరకూ అవిశ్రాంతంగా పని చేస్తాను, అధికారులతో పని చేయిస్తానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఉదయం 22 వ వార్డు పరిధిలో హీరో హెూండా షోరూం ఎదురుగా మంచి నీటి పైపు లైన్ లీకేజీ పనులను, రిజిస్టర్ ఆఫీసు ముందు ఉన్న సులభ కాంప్లెక్స్‌ను సందర్శించడం జరిగింది. సులభ కాంప్లెక్స్ ద్వారా వచ్చే వ్యర్థాలను మురుగు నీటి కాల్వలోకి పెట్టకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టిడ్కో గృహ సముదాయాన్ని సందర్శించి, మంచినీటి చెరువు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ వ్యవస్థ పనితీరుసు పరిశీలించారు. అనంతరం గణపవరం మంచినీటి చెరువును పరిశీలించడం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, టిడ్కో గృహాల లబ్దిదారులకు పలు సమస్యలు ఉన్నాయని, ఇళ్లు రిజిస్ట్రేషన్ జరిగి తాళాలు తీసుకొని నివాసం ఉండని ఇళ్లు వెనక్కు తీసుకోవడం జరుగుతుందని. నెల రోజుల వ్యవధిలో ప్రభుత్వం నుండి గృహాల లబ్దిదారులకు సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే నాన్ లే అవుట్ల పేరిట గత 5 సంవత్సరాలలో జరిగిన దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి ధృడమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. లే అవుట్ లు ద్వారా ఇక నుండి స్థిరాస్తి వ్యాపారులు వారి వ్యాపారం స్వేచ్ఛగా చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు కూడా లే అవుట్ లలో ప్లాట్లు కొంటే అనుమతులు కూడా వెంటనే వస్తాయని తెలిపారు. శానిటేషన్ ను మెరుగుపరచడానికి ప్రతి రోజూ అధికారులను, స్థానిక పార్టీ నేతలను ఉదయం 6 గంటల నుండి వార్డులలో తిరిగి సమస్యలను పరిష్కరించమని సూచించానని,15 రోజుల వ్యవధిలో కొంత మార్పు కనిపించిందని ప్రజలే చెబుతున్నారని తెలిపారు. మరింత మెరుగైన శానిటేషన్ పట్టణ వాసులకు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా సాగుతామని తెలిపారు.

## ఎమ్మెస్సెస్ భవన్‌లో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

- ఘనంగా నివాళులర్పించిన మంగళగిరి టీడీపీ నేతలు



మంగళగిరి (చైతన్యరథం): జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలను టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా నియోజాకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం దేశ సార్వభౌమత్వాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఆయన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. భారతదేశంలో ప్రతిఒక్కరూ ఆయన చేసిన సేవల పట్ల గుర్తెరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ కార్యదర్శి కొదముల సురేష్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనంజయరావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్ కుమార్, గుంటూరు పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, గుంటూరు పార్లమెంటరీ సగర సాధికార కన్వీనర్ పందేటి తిరుపతయ్య, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధికార సమితి సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఎర్రగుంట్ల భాగ్య రావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, సీనియర్ నాయకులు నక్కా బాల కోటేశ్వరరావు, ఈపూరి బాబు, కుక్కమళ్ళ డానియల్, సాల్మన్ రవి, తోట శీనుబాబు, చావలి ఉల్లయ్య, కొప్పూరి రాంబాబు, కట్టెపోగు ఉదయ్ భాస్కర్, తెనాలి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# మోహన్...నేనున్నా... ఏం అధైర్య పడొద్దు

- ఆరోగ్య పరంగా నేను చూసుకుంటా
- పిల్లల చదువు భవిష్యత్తుకి నాది భరోసా
- 16వ డివిజన్ టీడీపీ నాయకుడు మురళీమోహన్‌ను పరామర్శించిన మంత్రి నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరం 16వ డివిజన్ టీడీపీ సీనియర్ నాయకుడు మురళీమోహన్ గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ... మురళీమోహన్ నివాసానికి వెళ్లారు. ఏం మోహన్ ఎలా ఉన్నావ్...ఆరోగ్యం ఎలా ఉంది...ఏం అధైర్య పడొద్దు...నేనున్నా... చూసుకుంటా... నీకు ఆరోగ్యపరంగా ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటానని...ఆ కార్యకర్తకు నారాయణ కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. ఈ నేపథ్యంలో...వారి కుటుంబ ధీన పరిస్థితిని చూసిన మంత్రి చలించిపోయారు. మీ ఇద్దరి ఆడ పిల్లల చదువు భవిష్యత్తుకు నాది భరోసా అంటూ... ఫ్రీ ఎడ్యుకేషన్ ఇప్పిస్తానని మురళీమోహన్‌కి హామీ ఇచ్చారు. దీంతో...మురళీమోహన్ కుటుంబం మంత్రి నారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని... ఏ కష్టమొచ్చినా తనను వచ్చి నేరుగా సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థ జీఎం విజయభాస్కర్ రెడ్డి, 16వ డివిజన్ క్లస్టర్ ఇన ఛార్జ్ అజయ్, డివిజన్ అధ్యక్షుడు సాయి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ వెంట రోడ్డు నిర్మాణం చేయిస్తాం

- డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు
- 15వ డివిజన్లల్లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): కృష్ణాకరట్ట రిటైనింగ్ వాల్ వెంబడి రోడ్డును నిర్మాణం చేసి స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారమార్గాన్ని తమ ప్రభుత్వం చూపుతుందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ రామలింగేశ్వ నగర్ శివశంకర్ రోడ్డు రిటైనింగ్ వాల్ వెంబడి సైడు కాలువలు, డ్రైనేజీ సమ్యలను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. అనంతరం 18 మ్యాన్హెరీల్స్ సంపు ఎత్తు పెంచేందుకు రూ.19.52 లక్షలతో గద్దె రామ్మోహన్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. రామలింగేశ్వరనగర్ రిటైనింగ్ వాల్ నిర్మాణం చరిత్రలో నిలిచిపోయే అంశమని అన్నారు. దాని పక్కన రోడ్డు నిర్మాణం చేయాలని నిర్ణయించామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణం చేయకుండా ఇసుకతో పూడ్చి వేయడంతో డ్రైనేజీ వ్యవస్థ మొత్తం అస్థవ్యస్థంగా తయారైందన్నారు. సుమారు రూ.50 కోట్లు కోసం వైఎస్సార్సీపీ నాయకులు కక్కుర్తిపడి డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేశారన్నారు. దీనివల్ల స్థానికంగా ఉంటున్న వారు డ్రైనేజీ లేక చాలా అవస్థలు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఆకతాయిలు చేరి గంజాయి సేవిస్తూ వివాదాలు సృష్టిస్తున్నారని చెప్పారు. నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల గురించి ఆలోచించే వ్యక్తి కాబట్టి ఇక్కడ రోడ్డు నిర్మాణం చేయాలని నిర్ణయించారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులకు అవినీతికి పాల్పడాలనే ఆలోచన ఉంది కాబట్టే ఇక్కడ రోడ్డును మూసి వేసి ఇసుకను నింపారని చెప్పారు. దీనివల్ల ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఈ అంశాన్ని చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళి ఇక్కడ రోడ్డు నిర్మాణంతో పాటుగా డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హామీ ఇచ్చారు. ఇక్కడ రోడ్డు నిర్మాణం చేయాలని స్థానిక ప్రజలందరూ కోరుకుంటున్నారని చెప్పారు.

జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షుడు గాదిరెడ్డి అమ్ములు మాట్లాడుతూ.. ఇక్కడ ఉన్న రోడ్డులో 18 భూగర్భ డ్రైనేజీ సంపులు ఉన్నాయని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం వాటిని ఇసుక వేసి పూడ్చి వేసిందన్నారు. దీనివల్ల డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ సంపులను ఎత్తు పెంచి నిర్మాణం చేసేందుకు ఇప్పుడు పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్వయంగా పరిశీలించి పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ తెదేపా అధ్యక్షులు చిప్పాద నాగేశ్వరరావు, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, పఠాన్ హయాత్ ఖాన్, ఇ.ఇ సామ్రాజ్యం, మాజీ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి బహదూర్, బందారు సుబ్బారావు, గద్దె రమేష్, దేవపుత్ర సుబ్రమణ్యం, నిమ్మల హైమావతి, సట్టు శ్రీను, కంటపూడి శేషుబాబు, ఆకుమళ్ళ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ స్టేడియం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

- జిల్లా కలెక్టర్‌ను కోరిన టీడీపీ ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): గత 50 సంవత్సరాల క్రితం నిర్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ప్రసిద్ధి చెందిన బ్రహ్మానందరెడ్డి స్టేడియం ప్రస్తుతం దీనావస్థకు చేరుకుందని, తక్షణమే ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమెతో ప్రత్యేకంగా సమావేశమై గత పాలకులు స్టేడియంలో ఉన్న బాస్కెట్ బాల్ కోర్టులను ధ్వంసం చేశారని స్టేడియం అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్టేడియంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, ఇండోర్ స్టేడియంలో ఫ్లోరింగ్, రూఫ్ పూర్తిగా దెబ్బతిన్న దని, క్రీడా పరికరాలు అందుబాటులో లేవని, జిమ్ నిర్జీవంగా ఉందని, ప్రధాన స్టేడియం ఎర్రమట్టితో ఆధునికరించవలసి ఉండగా గత ప్రభుత్వంలో స్టేడియం ను గ్రావెల్ తో నింపి సర్వనాశనం చేసిందని నసీర్ ఫిర్యాదు చేశారు. ఇంత పెద్ద స్టేడియంలో సరియైన వాకింగ్ ట్రాక్ కూడా లేదని, గతంలో ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లను అందించిన ఈ బీఆర్ స్టేడియం ఈ స్థితికి రావడానికి వైసీపీ నాయకులే కారణమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఇప్పటికైనా బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అభివృద్ధిపై డీపీఆర్ తయారుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ది చేయాల్సిందిగా ఎమ్మెల్యే నసీర్ కలెక్టర్‌ని కోరారు. నందివెలుగు రోడ్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు.

చైతన్యరథం

# వైసీపీ నాయకుల అరాచకాలకు ఇదే ప్రత్యక్ష ఉదాహరణ

- ఆర్డిటి నిర్మిస్తున్న ఇళ్లకు ఇసుక ఇవ్వకుండా అడ్డుకున్నారు
- ఇసుక ఇవ్వకుండా అడ్డుకుంటే.. ఆరోజు నేను స్పందించాను.. ఎమ్మెల్యే పరిటాల సునీత
- రామగిరి మండలం గంగంపల్లి తండాలో పర్యటన



రాప్తాదు (చైతన్యరథం): అమ్మ పెట్టదు... అడుక్కు తిననివ్వదన్న రీతిలో వైసిపి నాయకుల పాలన సాగిందని మాజీ మంత్రి రాప్తాదు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఇల్లు నిర్మిస్తామని మోసం చేసింది చాలక... ఆర్డిటి నిర్మిస్తున్న ఇళ్లకు అప్పట్లో ఇసుక ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆమె ఆరోపించారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీలోని గంగంపల్లి తండాలో శుక్రవారం సునీత పర్యటించారు. ఆర్డిటి సహకారంతో నిర్మించిన నూతన కాలనీని ఆమె పరిశీలించారు. గతంలో ఇక్కడ ఆర్డిటి వారు 30 గృహాలను నిర్మించారు. ఆర్డిటితోపాటు లబ్ధిదారుల వాటా కింద 8 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు. సరైన ఉపాధి లేక ఇబ్బందుల్లో ఉన్న వీరికి గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల విలువైన సబ్సిడీ లోన్స్ మంజూరు చేయించి గొర్రెలు, మేకలు, పశువుల యూనిట్లను అందించాము. దీని ద్వారా వారు జీవనోపాధి పొందుతున్నారు. గంగంపల్లి సమీపంలో మారుమూల ప్రాంతంలో ఉన్న వీరికి ప్రధాన రహదారిలో గృహాలను నిర్మించడం జరిగింది. గృహాలను నిర్మించే సమయంలో ఇసుక అందకుండా గతంలో వైసిపి నాయకులు ఇబ్బందులకు గురి చేశారని... ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వద్దకు వస్తేనే ఇసుక ఇస్తామని బెదిరించగా.. ఒక సంవత్సరం పాటు గృహనిర్మాణాలనే నిలిపివేశారు. ఈ విషయం తెలుసుకున్న సునీత వారికి ఇసుక అందేలా చేసి గృహనిర్మాణాలు పూర్తి చేయించారు. కాలనీ నిర్మాణ దశలో నీటి సౌకర్యం కోసం ముత్యాలమ్మ ఆలయ నిధులతో అప్పటి కమిటీ చైర్మన్ ధర్మవరపు కొండన్న బోర్ మోటార్ సమకూర్చారు. ప్రస్తుతం కాలనీలో 5 సిసి రోడ్ల నిర్మాణానికి 40లక్షలతో నివేదికలు సిద్ధం చేసిన నేపథ్యంలో వాటిని సునీత పరిశీలించారు. కాలనీలో తాగునీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా సునీత సానుకూలంగా స్పందించారు. వీటితోపాటు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఎలక్ట్రికల్ పోల్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ పేదలకు తమ ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందన్నారు త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు వేగవంతమవుతాయని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం గంగాధర్ అనే రైతు సాగుచేసిన దానిమ్మ, అరటి తోటలను పరిశీలించారు. పంటకు అవుతున్న పెట్టుబడులు, మందుల పిచికారీ, దిగుబడులు, అలాగే ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## యువతకు ఆదర్శంగా నిలుస్తున్న గళ్ళా మాధవి

- తన నెలవారి జీతాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడంపై తెలుగుయువత నేతల అభినందనలు



గుంటూరు (చైతన్యరథం): గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ రాజకీయాల స్ఫూర్తితో తన నెలవారి జీతాన్ని ప్రజలకు అంకితం చేసిన గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గళ్ళామాధవి నిర్ణయం యువతకు స్ఫూర్తిదాయకమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కొనియాడారు. గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలిగా గళ్ళా మాధవి తొలి పరిచయంతోనే తనదైన శైలిలో పరిపాలనతో ముందుకు సాగుతున్నారని అన్నారు. నమ్మి ఓట్లేసిన ప్రజలకు అండగా ఉంటూ గుంటూరు అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని తలంపుతో కష్టపడుతున్న తీరు అభినందనీయమని అలాగే ప్రభుత్వం శాసనసభ్యురాలిగా తనకిచ్చిన నెలవారీ జీతం 1 లక్షా 50 వేల రూపాయలను ప్రజలకు, సామజిక సేవ కార్యక్రమాలకు ఇస్తామని ప్రకటించటంతో నేటి యువతరానికి గల్లా మాధవి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. శాసన సభ్యురాలుగా అందుకున్న మొదటి నెల జీతంగా 1,75,000ల నుండి అందులో 20 వేల రూపాయలు తిరుమల తిరుపతి దేవస్థానంకు 25000 రూపాయలు పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని పేదల కొరకు పదివేల రూపాయలు దుప్పట్లు కొనుగోలు, సచివాలయాల పరిధిలో పదివేల రూపాయలతో మొక్కలు కొనుగోలు చేసి వాటిని నాటేందుకు 50 వేల రూపాయలు ఎన్డీఏ కూటమిలో ఉన్న పేద కార్యకర్తలకి ఒక్కొక్కరికి 5000 చొప్పున 10 మందికి ఆర్థిక సాయం అందజేసేందుకు, పేద ప్రజల కోసం ఒక్కొక్కరికి 10,000 చొప్పున ఐదుగురికి 50 వేల రూపాయలు అందజేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అధినేత చంద్రబాబునాయుడి అవినీతి రహిత సమాజానికి తోడ్పడుతూ నియోజకవర్గంలో జీరో కరప్షన్ పాలిటిక్స్ కు పెద్దపీట వేస్తూ యువతకు గళ్ళా మాధవి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.

## అవయువ దానం మహోన్నతం

- మనిషిని తిరిగి బ్రతికించేంది అవయువదానమొక్కటే
- విజయవాడలో నిర్వహించిన జీవన్ దాన్ ఆర్గాన్ డోనేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): అవయువ దానం ఎంతో మహోన్నతమైందని, ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా, మరణించిన వ్యక్తిని చిరంజీవిగా చేస్తుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జీవన్ దాన్ ఆర్గాన్ డోనేషన్ డే సందర్భంగా ప్రజలకు అవయువ దానంపై అవగాహనక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ... న్ని దానాల కన్నా అవయువ దానం మిన్న అని, మనిషిని తిరిగి బ్రతికించగలిగేది అవయువ దానమొక్కటేనని పేర్కొన్నారు.

అవయువ దానం పట్ల సమాజంలో నెలకొనివున్న అపోహలు తొలగిపోయేలా, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కుల, మత, జాతి, వయో బేధాలకు అతీతంగా అవయువ దానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బొండా ఉమా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అవయువాలను దానం చేసేందుకు ముందుకొచ్చిన పలువురిని బొండా ఉమా సత్కరించారు.

## రాష్ట్రంలో జలవనరుల రంగం అభివృద్ధికి ఆద్యుడు చంద్రబాబు

- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో జలవనరుల రంగ అభివృద్ధికి కృషి చేసిన వారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అగ్రభాగాన నిలుస్తారని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కర్నూలు జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండి నాగార్జునసాగర్‌కు 10 గేట్ల ద్వారా సాగునీటిని విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జలసిరికి హారతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం సాగునీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పచ్చకండువా వేసి ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో జలవనరుల రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రూ.13,308 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జలవనరులరంగం నిర్వీర్యం గురించి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయమై శనివారం ఉదయం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2019 వరకు జలవనరుల రంగానికి 68,293 కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 62 ప్రాజెక్టులను చేపట్టి, 23 ప్రాజెక్టులను పూర్తి చేసి 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాల నూతన ఆయకట్టును రైతులకు అందిస్తే, వై.సి.పి. ప్రభుత్వం విధ్వంసక పాలన చేసి 2019 నుంచి 2024 వరకు 32 వేల కోట్లు ఖర్చు చేసి అందులో జీతాలు, బకాయిలకు 10వేల కోట్లు తీసివేస్తే మొత్తం 22వేల కోట్లు వృధా చేసి ఒక్క ఎకరం కూడా నూతన ఆయకట్టు తీసుకురాలేదని తీవ్రంగా విమర్శించారు. 2014 - 19 మధ్యలో సాగునీటి సంఘాల వ్యవస్థను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకువచ్చి జలవనరుల రంగాన్ని బలోపేతం చేయటం వలన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మేజర్, మీడియం ప్రాజెక్టుల్లో సాగునీరు సకాలంలో రైతులకు అందటం వలన రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎంతో మేలు జరిగిందన్నారు. అట్లాగే కృష్ణా గోదావరి నదులను పట్టిసీమ ద్వారా అనుసంధానం చేసి 2015 నుంచి 2019 వరకు 358 టి.ఎం.సి.ల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు అందించటం వల్ల రైతులకు రూ.45వేల కోట్లు ఆదాయం వచ్చిందని గత వై.సి.పి. ప్రభుత్వం అసమర్ధ నీటి యాజమాన్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మేజర్ ప్రాజెక్టుల్లోను రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ప్రస్తుతం ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో సకాలంలో వర్షాలు కురిసి శ్రీశైలం నిండటమే కాకుండా నాగార్జునసాగర్ కూడా నిండి పులిచింతల, ప్రకాశం బ్యారేజ్వరకు నీరు వచ్చే పరిస్థితి రావటం రైతులకు ఎంతో శుభసూచకం అన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రామాయపట్నం పోర్టు ను సందర్శించిన అబ్దుల్ అజీజ్



నెల్లూరు (చైతన్యరథం): పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రోడ్లు మరియు భవనాల శాఖమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిలతో కలిసి రామాయపట్నం పోర్టును టీడీపీ నేత అబ్దుల్ అజీజ్ సందర్శించారు. ముందుగా పోర్టు స్థితిగతులు, చేపట్టవలసిన పనులు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పోర్టును సందర్శించారు. అనంతరం అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబ డుల కమిషనర్ సురేష్, మ్యారి టైం బోర్డు సీఈఓ. ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఆనంద్, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యావతి, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వరదరాజులరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన పలువురు వైసీపీ కౌన్సిలర్లు

ప్రొద్దుటూరు (చైతన్యరథం): వైసీపీకి చెందిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించిన వరదరాజులరెడ్డి... పార్టీ కండువాలు కప్పారు. వైసీపీ పాలనలో ప్రజాభిప్రాయానికి విలువ లేదని, ఆ పార్టీ అధినాయకత్వం సైతం కిందిస్థాయి నాయకత్వాన్ని ఏనాడు పట్టించుకోలేదన్నారు. జగన్ కు నాయకత్వ లక్షణాలు లేవని, ఎన్నికల్లో ప్రజాతీర్పు చూసి జగన్ ఖంగుతిన్నారని అన్నారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా పతానికి చేరుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాగుల శాంతి, షేక్ కమాల్ బాషా 24వవార్డు, మోతుకూరి జయలక్ష్మి, రావులకొల్లు అరుణ తదితరులు పాల్గొన్నారు.